
రక్షణ మంత్రిత్వ శాఖ
8
సంవత్సరాల
సంస్కరణలు
June 2022
www.mod.gov.in

“మీ అవసరాలకు చక్కగా సరిపోగల విధంగా రూపొందించిన, ప్రత్యేక వ్యవస్థ మీకు సొంతంగా ఉండాలన్నదే రక్షణలో మౌలిక సూత్రం, అప్పుడే అది మీకు సహాయకారి అవుతుంది. 10 దేశాలకు ఒకే రకమైన రక్షణ పరికరాలున్నట్లయితే మీ సైనిక దళాలకు వాటికే ప్రత్యేకమైన లక్షణం అంటూ ఏదీ ఉండదు. మీ దేశంలో మీరు సొంతంగా పరికరాలు అభివృద్ధి చేసుకున్నప్పుడే ఆ ప్రత్యేకత, ఆశ్చర్యం గొలిపించే ప్రత్యేక  లక్షణాలు సాధ్యమవుతాయి.

**- ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ**

(“రక్షణలో ఆత్మనిర్భరత-కార్యాచరణకు పిలుపు” పేరిట నిర్వహించిన బడ్జెట్ అనంతర వెబినార్ లో)



# దృఢమైన రక్షణ, నమ్మకమైన జాతి

- 8 సంవత్సరాలలో సరిపోల్చడానికి సాటి లేని సంస్కరణలు, సైనిక దళాల ఆధునికీకరణ
- అత్యంత అధునాతనమై ఆయుధాలు, ప్లాట్ ఫారంలు సాధన సంపత్తిగా గల ప్రపంచంలోనే రెండో పెద్ద సైనిక వ్యవస్థ
- వైమానిక దళం పోరాట సామర్థ్యాలను మెరుగుపరిచే రఫేల్ & ఎల్.సి.ఎ తేజస్
- రక్షణలో ఆత్మనిర్భరత: రక్షణ సామర్థ్యాలను మరింత లోతులకు నడిపించిన దేశీయంగా తయారైన నౌకలు, జలాంతర్గాములు
- సైన్యానికి మేక్ ఇన్ ఇండియా ట్యాంకులు, క్షిపణులు, చేతి గ్రెనేడ్లు
- సరిహద్దు మౌలిక వసతుల అభివృద్ధితో ఉత్తేజితమైన సెక్యూరిటీ లాజిస్టిక్స్
- రక్షణ బాధ్యతలు సమానంగా మోస్తున్న నారీ శక్తి



# అగ్నిపథ్

- యువతను 4 సంవత్సరాల కాలానికి సాయుధ దళాల్లో "**అగ్నివీరులు**"గా నియమించుకునేందుకు పరివర్తిత సంస్కరణ
- 171/2-21 సంవత్సరాల మధ్య వయస్సులైన మగ, ఆడవారికి ప్రవేశం (తొలి బ్యాచ్ కి రెండేళ్ల వయోపరిమితి సడలింపు - 23 సంవత్సరాలు)
- సాయుధ దళాలకు యువశక్తిని... కొత్త "**ఉత్తేజం, ఉత్సాహం**" అందించేందుకు రూపొందించిన కార్యక్రమం
- మరింత సాంకేతిక నైపుణ్యాలు గల సైన్యం సంసిద్ధత దిశగా మార్పు
- ప్రతిభ, వ్యవస్థాగత అవసరాలు ఆధారంగా 25% అగ్నివీరులకు రెగ్యులర్ కాడర్ లో చేరే అవకాశం

**సైన్యం, నౌకాదళం, వైమానిక దళంలో నియామకాలకు ఇప్పటికే నోటిఫికేషన్ జారీ!**



# “అగ్నివీరుల”కు మద్దతు చర్యలు

## 4 సంవత్సరాల కాలపరిమితి అనంతరం

- **రక్షణ మంత్రిత్వ శాఖ ఉద్యోగ ఖాళీలలో 10% రిజర్వేషన్**

  కోస్తా రక్షక దళం, రక్షణ రంగానికి చెందిన సివిలియన్ పోస్ట్‌లు, 16 రక్షణ పి.ఎస్.యులకు వర్తింపు

- **హోం మంత్రిత్వ శాఖ నియామకాల్లో 10% రిజర్వేషన్**

  సిఏపిఎఫ్, అస్సాం రైఫిల్స్ లో వర్తింపు, 3 సంవత్సరాలు; తొలి బ్యాచ్ కి 5 సంవత్సరాలు  వయోపరిమితి సడలింపు

- **భారత నౌకాదళానికి చెందిన 6 అవెన్యూలలో మర్చంట్ నౌకాదళంలో**

- **ఎన్ఐఓఎస్ సహాయంతో  విద్యా నైపుణ్యాల పెంపు**

  10వ తరగతి పూర్తి చేసిన అగ్నివీరులకు మరింత మెరుగైన విద్యార్హతల సాధనలకు, 12వ తరగతి పాస్ సర్టిఫికెట్ పొందడానికి అవసరమైన ప్రత్యేక కోర్సులు రూపొందించనున్న ఎన్ఐఓఎస్



- **రాష్ట్ర పోలీసు దళాల నియామకంలో ప్రాధాన్యత**

  రాష్ట్ర పోలీసు యంత్రాంగంలో అగ్నివీరులకు ప్రాధాన్యం

- **ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్, ఉద్యోగాలకు అవసరమైన నైపుణ్యాల అభివృద్ధి**

  అగ్నివీరులు ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్, ఉద్యోగాల్లో విభిన్న అవకాశాలు పొందడానికి వీలుగా సర్వీసులో ఉండగానే స్కిల్ ఇండియా సర్టిఫికేషన్ పొందే అవకాశం



# సాయుధ దళాల భారీ ఆయుధ సేకరణ

## బలమైన భారత్ కి బలమైన సేన

# భారత వైమానిక దళం
## గరుడ శక్తి

- 32 రఫెల్ యుద్ధ విమానాలు, రెండు ఫైటర్ స్క్వాడ్రన్ లకు పునరుజ్జీవం
- దేశీయంగా అభివృద్ధి చేసిన తేలికపాటి యుద్ధ విమానం తేజస్ తో రెండు స్క్వాడ్రన్ లు
- రోటరీ విభాగానికి బలోపేతానికి హెవీ లిఫ్ట్ చినూక్ లు & అపాచీ అటాక్ హెలికాప్టర్లు
- గగనతలం నుంచి గగనతలంలోని లక్ష్యాలకు గురి పెట్టే సూపర్ సోనిక్ క్షిపణి బ్రహ్మోస్ అనుసంధానత
- ఎస్.యు-30 ఎంకెఐపై ఎయిర్-ఎయిర్ రాడార్ గైడెడ్ క్షిపణి అస్త్ర
  కంటికి కనిపించనంత దూరం వరకు వీక్షించగల సామర్థ్యం ఉన్న గగనతలం నుంచి గగనతలం క్షిపణి వ్యవస్థ & అనుబంధ పరికరాలు
  భారత వైమానిక రంగానికి, భారత నౌకాదళానికి అందించడం కోసం అస్త్ర ఎంకెఐ సమీకరణకు రక్షణ శాఖ బిడిఎల్ తో రూ.2900 కోట్ల కాంట్రాక్టుపై సంతకం చేసింది.
- హిందూ మహాసముద్ర ప్రాంతంపై వ్యూహాత్మక సామర్థ్యం కోసం గగనతలం నుంచి భూతలానికి ప్రయోగించే బ్రహ్మోస్ క్షిపణి వ్యవస్థతో అనుసంధానం చేసిన కొత్త ఎస్.యు-30 ఎంకెఐ స్క్వాడ్రన్ ప్రారంభం
- సి-130 జె రవాణా విమానం కొనుగోలు
- 56 సి-295 ఎండబ్ల్యు రవాణా విమానాల కొనుగోలు కోసం స్పెయిన్ కు చెందిన ఎయిర్ బస్ డిఫెన్స్ అండ్ స్పేస్ కంపెనీకి కాంట్రాక్టు
- భారత వైమానిక దళ అవసరాల కోసం డి.ఆర్.డి.ఓ. అందించిన ఉపరితలం నుంచి గగనతలంలోకి ప్రయోగించే మధ్య శ్రేణి క్షిపణి వ్యవస్థ (ఎంఆర్ఎస్ఎఎం)
- రాజస్థాన్ లోని బార్మార్ లో ఎన్.హెచ్-925ఎ పై యుద్ధ విమానాల అత్యవసర ల్యాండింగ్ కేంద్రం












# భారత నౌకాదళం

## నావికాదళ పోరాట శక్తి

- దేశీయంగా తొలిసారిగా తయారైన రెండు విమాన వాహక ఐఎసి విక్రాంత్ నౌకల సముద్ర పరీక్షలు పూర్తి
- **ప్రాజెక్ట్ 75**
  ఆరు స్కార్పిన్-శ్రేణి జలాంతర్గాములు
  ఆరింటిలో నాలుగు - ఐఎన్ఎస్ కల్వరి, ఐఎన్ఎస్ ఖండేరి, ఐఎన్ఎస్ ఖరాంజ్, ఐఎన్ఎస్ వేల జల ప్రవేశం
  2022 ఫిబ్రవరిలో ప్రారంభమైన వజీర్ సముద్ర పరీక్షలు
  2022 ఏప్రిల్ లో ప్రారంభమైన వాగ్‌షీర్
- **ప్రాజెక్ట్ 15 బి**
  దేశీయంగా తయారైన గైడెడ్-మిసైల్ యుద్ధ నౌకల శ్రేణి
  ఐఎన్ఎస్ విశాఖపట్టణం
  2021 నవంబర్ లో ప్రారంభమైన ప్రాజెక్టులో ముందు వాగే నౌక
  మోర్ముగావ్
  2021 డిసెంబర్ లో తొలి సముద్ర పరీక్ష సంపూర్ణం
  సూరత్
  2022 మేలో ప్రారంభం
- **ప్రాజెక్ట్ 17 ఎ**
  గోప్యంగా తిరిగే సామర్థ్యం గల దేశీయంగా తయారైన యుద్ధనౌకల శ్రేణి
  నీలగిరి
  2019 సెప్టెంబర్ లో ప్రారంభం
  హిమగిరి
  2020 డిసెంబర్ లో ప్రారంభం
  ఉదయగిరి
  2022 మేలో ప్రారంభం






# భారత సైన్యం

## సైనిక శక్తికి మరింత బలం

- సైనిక శక్తికి మరింత బలం
  *118 ట్యాంకుల సరఫరాకు చెన్నైకి చెందిన హెవీ వెహికల్ ఫ్యాక్టరీకి రూ.7,523 కోట్ల ఆర్డర్*
- డి.ఆర్.డి.ఓ నుంచి సాంకేతిక పరిజ్ఞానం బదిలీతో ప్రైవేటుగా తయారైన మల్టీ-మోడ్ హ్యాండ్ గ్రెనేడ్లు
- 1.86 లక్షల బులెట్ ప్రూఫ్ జాకెట్ల కొనుగోలు
- అమేథిలో ఎకె-203 అసాల్ట్ రైఫిల్స్ ఉమ్మడి తయారీ కోసం రూ.5,100 కోట్ల విలువ గల ప్రాజెక్టు ఆమోదం
- దేశీయంగా తయారైన మనిషి తరలించుకు పోగల యాంటీ టాంక్ గైడెడ్ క్షిపణి పరీక్ష విజయవంతం
- భూ ఉపరితలం నుంచి గగనతలంలోకి ప్రయోగించగల మీడియం రేంజి క్షిపణి వ్యవస్థ పరీక్షలు రెండు విజయవంతం
- భూఉపరితలం నుంచి గగనతలంలోకి ప్రయోగించగల మీడియం రేంజి క్షిపణి (ఎంఆర్ఎస్ఏఎం) ప్రయోగం విజయవంతం
- దేశీయంగా తయారైన యాంటీ ట్యాంక్ గైడెడ్ క్షిపణి "హెలీనా" ప్రయోగాత్మక నిర్ధారణ పరీక్ష



ట్యాంక్ అర్జున్ (ఎమ్.కె-ఐఎ)



మేన్ పోర్టబుల్ యాంటీట్యాంక్ గైడెడ్ మిస్సైల్



ఎయిర్ మిస్సైల్ (ఎమ్ఆర్ఎస్ఏఎమ్)



# భారత కోస్తా దళం
## సముద్ర కాపలాదారు

- హిందుస్తాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ కు 16 అడ్వాన్స్ డ్ లైట్ హెలీకాప్టర్ల (ఎఎల్ హెచ్ ఎంకె-III) సరఫరా కాంట్రాక్టు
  ఇప్పటివరకు 13 హెలీకాప్టర్ల సరఫరా
  ఒడిశా, గుజరాత్, కేరళ, తమిళనాడు స్క్వాడ్రన్లకు మొత్తం 16 హెలీకాప్టర్ల అందించే ప్రణాళిక
- 24 ట్రాఫిక్ కొల్లిషన్ ఎవాయిడెన్స్ సిస్టమ్ (టిసిఎఎస్) ఏర్పాటు, అనుసంధానం నుంచి హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ కు కాంట్రాక్టు
  13 ఐసిజి డోర్నియర్లు పూర్తి
- 24 ట్రాఫిక్ కొల్లిషన్ ఎవాయిడెన్స్ సిస్టమ్ (టిసిఎఎస్) ఏర్పాటు, అనుసంధానం నుంచి హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ కు కాంట్రాక్టు
- 2017-22 మధ్యకాలంలో 22 వేగవంతమైన గస్తీ నావలు, రెండు పర్యావరణ కాలుష్య నియంత్రణ నావల కోసం ఒప్పందం పూర్తి.
- కర్ణాటకలోని మంగళూరు సమీపంలో ఉన్న కంజారులో అకాడమీ ఆఫ్ ఇండియన్ కోస్ట్ గార్డ్ కు అనుమతి
- ఐసిజి నిబంధనలకు అనుగుణంగా భారత ప్రత్యేక ఆర్థిక జోన్ల (ఇఇజెడ్) సందర్శన, బోర్డ్, సోదా & స్వాధీనం (విబిఎస్ఎస్) కోసం చట్టపరమైన అధికారాలకు అనుమతి

# ఆపరేషన్స్

పొరుగు దేశాలు/ సైన్యాలకు సహాయం

ఆపరేషన్ 'సాగర్ ఆరక్ష-II' 2021 కొలంబో ఆన్ బోర్డ్ ఎంవి ఎక్స్-ప్రెస్ పెరల్ ఫైర్ ఫైటింగ్ ఆపరేషన్

ఐసిజి, శ్రీలంక అధికార యంత్రాంగంతో కలిసి ఉమ్మడి ఆపరేషన్ తో ఆయిల్ పెద్ద ఎత్తున సముద్ర జలాలతో కలువకుండా నిలవరించగలిగాము.

2021లో ఐసిజిఎస్ సమర్థ్ సహకారంతో అగ్ని ప్రమాదంలో చిక్కుకున్న ఎంవి కవరట్టి ప్రయాణికుల షిప్ ని ఆంద్రోత్ కు తరలింపు

- ఐసిజి సమర్థ్ షిప్ సహకారంతో 274 ప్రయాణికులను సురక్షితంగా తరలింపు
- 350 ప్రయాణికులను ఎంవి కోరల్ కు తరలింపు

శ్రీలంక ఈస్ట్ కోస్ట్ లో ఎమ్.టి న్యూ డైమండ్ లో అగ్నిజ్వాలలు అదుపుచేసి, ఇంధనం సముద్రంలో కలువకుండా శ్రీలంక యంత్రాంగం, ఐసిజి సంయుక్తంగా చేపట్టిన ఆపరేషన్ సాగర్ ఆరక్ష-2020 ఫైర్ ఫైటింగ్ ఆపరేషన్

2022 బంగాళాఖాతంలో ఏర్పడిన అసాని తుఫానులో పౌరసేవా అధికార యంత్రాంగానికి సహాయం

సంఘటితమైన చర్యలతో సముద్రంలో ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం వాటిల్లలేదు

ఎమ్.వి గాల్ కన్‌స్ట్రక్టర్-2021

- 2021లో ఉత్తర ముంబైలో 'యాస్' తుఫానులో 47 నాటికల్ మైళ్ళలో 102 మందిని ఐసిజి చేతక్ హెలికాప్టర్ కాపాడింది.

తుఫానులో చిక్కుకుపోయిన 77 మంది తరలింపు

2021 'తాక్టే తుఫాను'

- 2020 లో బంగాళాఖాతం నైరుతిలో బురేవి తుఫాను నుంచి 147 మంది రక్షించబడ్డారు

ఐసిజి చేపట్టిన నిరంతర చర్యలతో ప్రాణ, ఆస్తి నష్ట నివారణ

స్మగ్లింగ్ నిరోధం, మాదక ద్రవ్యాల నియంత్రణ (ఎఎస్ & ఎన్ సి)

ఐసిజి ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల గుర్తింపు, పత్తి చర్యల కోసం బలమైన యంత్రాంగం

- వివిధ సంఘటనలలో

రూ. 13,557 కోట్ల విలువైన 5.7 టన్నుల మాదక ద్రవ్యాల పట్టివేత

- ఇప్పటివరకు రూ. 12,206 కోట్ల విలువైన మాదక ద్రవ్యాల పట్టివేత

"

రక్షణ రంగంలో ఆత్మనిర్భరత
మనం ఆయుధాలు దిగుమతి చేసుకునే ప్రక్రియ పూర్తి కావడానికి సుదీర్ఘ సమయం పడుతుంది. ఆ ఆయుధాలు మన రక్షణ దళాల చేతికి వచ్చే నాటికి వాటి కాలం చెల్లిపోతుంది. ఆత్మనిర్భర్ భారత్ ప్రచారం, మేక్ ఇన్ ఇండియా కార్యక్రమంలోనే దానికి పరిష్కారం ఉంది. దేశీయంగా తయారైన పరికరాలు తమ చేతిలో ఉన్నప్పుడు మన భద్రతా దళాల విశ్వాసం, గర్వం ఇనుమడిస్తాయి.

- ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ

("రక్షణలో ఆత్మనిర్భరత-కార్యాచరణకు పిలుపు" పేరిట నిర్వహించిన బడ్జెట్ అనంతర వెబినార్ లో)



# రక్షణలో ఆత్మనిర్భరత - రూపు దిద్దుకుంటున్న కల



- దేశీయ తయారీ రంగం కోసం 310 రక్షణ పరికరాలు రిజర్వ్ (కేటాయింపు)
- 2022-23 కాపిటల్ అక్విజిషన్ బడ్జెట్ లో 68% పెంపు, దేశీయ సమీకరణ మూలధనం కోసం రూ.84,598 కోట్లు కేటాయింపు
- ప్రైవేటు పరిశ్రమలు, ఎంఎస్ఎంఇ, స్టార్టప్ లకు ప్రోత్సాహం అందించడం కోసం దేశీయ మూలధన సమీకరణలో 25% (రూ.21,149 కోట్లు) కేటాయింపు
- డిఎపి 2020 డిపిపి కింద కొత్త నిబంధనల ద్వారా సేకరణ ప్రక్రియ వేగవంతం
- దేశీయ తయారీ రంగానికి ఉత్తేజం అందించడం కోసం ఉత్తర్ ప్రదేశ్, తమిళనాడుల్లో రెండు రక్షణ పారిశ్రామిక కారిడార్ల ఏర్పాటు
- సాయుధ దళాలకు సృజనాత్మకంగా నమూనా పరిష్కారాలు సృష్టించే వారి కోసం డిఫెన్స్ ఇన్నోవేషన్ స్టార్టప్ చాలెంజ ప్రారంభం
- ఆర్ అండ్ డి బడ్జెట్లో 25% పరిశ్రమ, స్టార్టప్, విద్యారంగానికి కేటాయింపు





- **రక్షణ ఎగుమతుల్లో 334% పెరుగుదల**
  - *(2014-15లో రూ.1,941 కోట్ల నుంచి 2020-21 నాటికి రూ.8,434 కోట్లకు)*
  - *ఇప్పుడు 84 దేశాలకు రక్షణ పరికరాల ఎగుమతి*
- **భారత్ లో తయారీ (మేక్ ఇన్ ఇండియా), ప్రపంచం కోసం తయారీ (మేక్ ఫర్ ద వరల్డ్) సాధన కోసం రక్షణ రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల వాటా పెంపు; కొత్త రక్షణ పారిశ్రామిక అనుమతులు పొందాలనుకునే కంపెనీలు ఆటోమేటిక్ రూట్ లో 74%, ప్రభుత్వ అనుమతి ద్వారా 100% సమీకరించుకునే అవకాశం**
- **2022-23 కేంద్ర బడ్జెట్లో 12.82% పెరిగి రూ.1.52 లక్షల కోట్లకు చేరిన మూలధన కేటాయింపు**
- **స్వయంసమృద్ధ భారత నౌకాదళం**
  - *2014లో దేశీయంగా నౌకాదళ ఆయుధ సామగ్రి తయారుచేసే కంపెనీలకు దక్కిన 71% అనుమతులు అవసరం ఉయిన (ఏఓఎన్) కాంట్రాక్టులు, 88% వృద్ధి ఆధారిత కాంట్రాక్టులు*
  - *నౌకాదళ ఆయుధ సామగ్రిలో 90% దేశీయత*
  - *గత ఐదు సంవత్సరాల కాలంలో నౌకాదళ ఆధునికీకరణ బడ్జెట్లో మూడింట రెండు వంతులు దేశీయ కొనుగోళ్లకే వినియోగం*
  - *మొత్తం ఆర్డర్లు జారీ చేసిన 41 నౌకలు/ జలాంతర్గాముల్లో 39 భారత షిప్ యార్డులకే కేటాయింపు*





# సంస్కరణల పథంలో భారత సాయుధ దళాలు

- చీఫ్ ఆఫ్ డిఫెన్స్ పదవి కొత్తగా ఏర్పాటు
- సైనిక వ్యవహారాల శాఖకు విప్లవాత్మక సంస్కరణలు చేపట్టే బాధ్యత
- త్రివిధ దళాల మధ్య సమన్వయం, అందుబాటులో ఉన్న వనరుల సంపూర్ణ వినియోగం లక్ష్యం





## ఆర్థికపరమైన అధికారాలు

- సర్వీస్ హెడ్ క్వార్టర్స్ కు ఆపరేషనల్ సామర్థ్యాలు పెంచుకునేందుకు అవసరమైన చర్యలు తీసుకునే అధికారం
  - ఆయుధ సామగ్రి, విడిభాగాల కొనుగోలు కోసం సాయుధ దళాలకు అత్యవసర ఆర్థికాధికారాలు
  - రూ.500 కోట్ల వరకు వ్యయంపై నిర్ణయాలు తీసుకునేందుకు వీలుగా ఉపదళాధిపతులకు అధికారాల పెంపు
  - సర్వీస్ హెడ్ క్వార్టర్స్ కు ప్రత్యేక అత్యవసర అధికారాలు
  - రూ.500 కోట్ల వరకు మూలధన సమీకరణకు నిర్ణయం తీసుకునే అధికారం ఎస్ హెచ్ క్యూలకు, ఎంఒడీలకు రూ. 2000 కోట్ల వరకు నిర్ణయాలు తీసుకునే అధికారం

# ఆర్డినెన్స్ ఫ్యాక్టరీల సామర్థ్యాల సమీకరణ, కొత్త శక్తి

- దేశంలోని 41ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలను 7 కొత్త డి.పి.ఎస్.యు లుగా 2021 అక్టోబర్ లో రీ గ్రూపింగ్, మరింత స్వయంప్రతిపత్తి

- ఏర్పాటైన 6 నెలల వ్యవధిలోనే ఏడింటిలో ఆరు లాభాల బాట




| క్రమ సంఖ్య | కొత్త రక్షణ కంపెనీ | అంచనా లాభం (2021 అక్టోబర్ 1 నుంచి 2022 మార్చి 31 వరకు) (రూ. కోట్లలో) |
|---|---|---|
| 1. | మ్యూనిషన్స్ ఇండియా లిమిటెడ్ | 28 |
| 2. | ఆర్మర్డ్ వెహికల్ నిగమ్ లిమిటెడ్ | 33.09 |
| 3. | ఇండియా ఆప్టెల్ లిమిటెడ్ | 60.44 |
| 4. | అడ్వాన్స్‌డ్ వెపన్స్ అండ్ ఎక్విప్‌మెంట్ ఇండియా లిమిటెడ్ | 4.84 |
| 5. | గ్లైడర్స్ ఇండియా లిమిటెడ్ | 1.32 |
| 6. | ట్రూప్ కంఫర్ట్స్ లిమిటెడ్ | 26 |
| 7. | యంత్ర ఇండియా లిమిటెడ్ | (-)111.49 |

# రక్షణ ఆర్ & డి లో ఆవిష్కరణలు

## రుస్తోం-II-మల్టీ-మిషన్ మానవ రహిత ఏరియల్ వెహికల్

- సుదీర్ఘ నిఘా నిర్వహించాల్సిన కార్యకలాపాల కోసం 24 గంటలు పని చేయగల సామర్థ్యం ఉన్న వాహనం

## నిర్భయ్

లాంగ్ రేంజ్ సబ్ సోనిక్ క్రూయిజ్ క్షిపణి

- దేశంలో తొలిసారిగా డిజైన్ చేసి తయారుచేసిన క్రూయిజ్ క్షిపణి
- 1,000 కిలోమీటర్ల రేంజ్
- 300 కిలోల వార్ హెడ్లు మోసుకుపోగల సామర్థ్యం
- బహుళ వేదికలపై ఉపయోగించగల వెసులుబాటు





## బ్రహ్మోస్

బ్రహ్మోస్ సూపర్ సోనిక్ క్రూయిజ్ క్షిపణి ఎయిర్ వెర్షన్

- దేశీయ పరికరాలు అధికంగా వినియోగించిన, పనితీరు మెరుగుపరిచిన సూపర్ సోనిక్ యుద్ధ విమానం సుఖోయ్ 30 ఎంకె-ఐపై విజయవంతంగా ప్రయోగం

## మీడియం రేంజ్ భూ ఉపరితం-టు-ఎయిర్ క్షిపణి

- ఐఎన్ఎస్ కోచిపై ఆపరేషనల్ ఫ్లైట్ పరీక్షలు
- సెంట్రలైజ్డ్ మోడ్ ఆఫ్ ఆపరేషన్ విధానంలో సీస్కిమ్మింగ్ క్షిపణితో ఇంటర్ సెప్షన్ సామర్థ్యాలు గల ఆయుధ వ్యవస్థ విజయవంతంగా ప్రయోగం

## ఐఎన్ఎస్ విక్రమాదిత్యపై తొలిసారి ఎల్.సి.ఎ నేవీ ల్యాండింగ్

- విస్తృత పరీక్షల అనంతరం 2020 జనవరిలో ఐఎన్ఎస్ విక్రమాదిత్యపై విజయవంతంగా ప్రయోగం

## అగ్ని-5

లాంగ్ రేంజ్ భూతలం నుంచి భూతలానికి బాలిస్టిక్ క్షిపణి

- 2018లో మూడు సార్లు ప్రయోగం
- ఏడు విజయవంతమైన ఫ్లైట్ ప్రయోగాలు పూర్తి

## నాగ్ క్షిపణి

- పోఖ్రాన్ రేంజ్ నుంచి 2020 అక్టోబర్ లో 3వ తరానికి చెందిన యాంటీ-ట్యాంక్ గైడెడ్ క్షిపణి నాగ్ తుది వినియోగ ప్రయోగం
- వాస్తవ వార్ హెడ్ సహాయంతో సమన్వయం చేసిన క్షిపణి; నిర్దేశిత దూరంలో లక్ష్య ట్యాంక్ ఏర్పాటు

## అస్త్ర

గగనతలం నుంచి గగన తలానికి రేంజ్ క్షిపణి కన్నా దూరంగా వీక్షణ

- అధిక సింగిల్ షాట్ కిల్ సామర్థ్యం
- సూపర్ సోనిక్ ఏరియల్ లక్ష్యాలను వినాశం చేయగల విధంగా అభివృద్ధి

## పినాక రాకెట్ సిస్టమ్

- 2020 నవంబర్ లో ఒడిశా తీరంలో విజయవంతంగా ప్రయోగం



## క్విక్ రియాక్షన్ సర్ఫేస్ టు ఎయిర్ క్షిపణి వ్యవస్థ

- మీడియం రేంజి, మధ్యశ్రేణి ఎత్తులో బాన్షీ పైలట్ రహిత టార్గెట్ ఎయిర్ క్రాఫ్ట్ పై ప్రయోగంతో  సాధించిన ఒక ప్రధాన మైలురాయి

## లాంగ్ రేంజి సర్ఫేస్ టు ఎయిర్ క్షిపణి

- భారత నౌకాదళం గగనతల సామర్థ్యాలు పటిష్టం చేయడానికి డి.ఆర్.డి.ఓ. ఇజ్రాయెల్ ఏరోస్పేస్ ఉమ్మడిగా అభివృద్ధి చేసిన వ్యవస్థ

## హెలీనా (ఆర్మీ వెర్షన్), ధ్రువాస్త్ర (ఎయిర్ ఫోర్స్ వెర్షన్)

- మూడో తరానికి చెందిన లాక్ ఆన్ బిఫోర్ లాంచ్ (ఎల్ఓబిఎల్) ఫైర్ అండ్ ఫర్గెట్ యాంటీ-టాంక్ గైడెడ్ క్షిపణి
- డైరెక్ట్ హిట్ మోడ్, టాప్ అటాక్ మోడ్ రెండింటిలోనూ లక్ష్యాలను గురి పెట్టగల సామర్థ్యం

## మనిషి తీసుకుపోగల యాంటీ-టాంక్ గైడెడ్ క్షిపణి

- దేశీయంగా అభివృద్ధి చేసిన తక్కువ బరువుతో, ఫైర్ అండ్ ఫర్గెట్ క్షిపణి ప్రయోగం విజయవంతం

## ఆకాశ్ ప్రైమ్ క్షిపణి

- మరింత కచ్చితత్వం కోసం దేశీయంగా అభివృద్ధి చేసిన యాక్టివ్ రేడియో ఫ్రీక్వెన్సీ సీకర్

## మనిషి తీసుకుపోగల యాంటీ-టాంక్ గైడెడ్ క్షిపణి

- 2022 జనవరిలో డి.ఆర్.డి.ఓ పరీక్ష నిర్వహించిన  ఫైనల్ డెలివరబుల్ కన్ ఫిగరేషన్ గల ఎంపిఎటిజిఎం



## ప్రాలే

- 2021 డిసెంబర్ 22వ తేదీన దేశీయంగా తయారుచేసిన భూతలం నుంచి భూతలానికి క్షిపణి తొలి ప్రయోగం



## సాంకేతిక పరిజ్ఞాన బదిలీ

- భారత పరిశ్రమలకు మద్దతుగా సాంకేతిక పరిజ్ఞాన బదిలీ పత్రాల రూపంలో సంబంధిత పరిజ్ఞానం సమకూర్చబడుతుంది
- అభివృద్ధి-ఉత్పత్తి భాగస్వామి/అభివృద్ధి భాగస్వామి/ఉత్పాదక ప్రాతినిధ్య సంస్థలకు 'టీఓటీ' రుసుము లేకుండా; ఇతర పరిశ్రమలకు మొత్తం ప్రాజెక్టు వ్యయంలో 5 శాతం మేర ఒకసారి 'టీఓటీ' రుసుము చెల్లింపుతో సాంకేతిక పరిజ్ఞాన బదిలీ
- సాయుధ బలగాలకు ఇతర ప్రభుత్వ విభాగాలకు నికర విక్రయాలపై రాయల్టీ విధింపు ఉండదు; భారత వాణిజ్య మార్కెట్లలో అమ్మకాలు, ఎగుమతులపై రాయల్టీ 2 శాతంగా ఉంటుంది

## సాంకేతిక పరిజ్ఞాన అభివృద్ధి నిధి

- భారత పరిశ్రమలలో.. ముఖ్యంగా 'ఎంఎస్‌ఎంఈ'లలో రక్షణ ఉత్పత్తుల స్వదేశీ తయారీ కోసం రూ.100 కోట్లతో మూలనిధి
- 'డిఆర్‌డిఒ', సాయుధ బలగాలు, 'డీపీఎస్‌యూ'ల అవసరాల మేరకు కొత్త సాంకేతికతల అభివృద్ధి కోసం కూడా ఈ నిధిని వాడుకోవచ్చు
- 'టీడీఎఫ్' కింద ఒక్కొక్క ప్రాజెక్టు వ్యయం లోగడ ఉన్న రూ.10 కోట్లు నుంచి ఇప్పుడు రూ.50 కోట్లకు పెంపు

## భారత పరిశ్రమలకు డీఆర్‌డీవో పేటెంట్లు

- అన్ని పేటెంట్లు, సంబంధిత మేధో ప్రచురణలు 'డీఆర్‌డీవో' వెబ్‌సైట్‌లో లభ్యం. భారతీయ పరిశ్రమలు వాటిని ఉచితంగా వాడుకోవచ్చు.




"2016 నాటి మెరుపుదాడులు (సర్జికల్ స్ట్రైక్) 2019 నాటి బాలాకోట్
వైమానిక దాడులు కేవలం సైనిక దాడులు కావు... భారతదేశంపై
పరిమిత వ్యయంతో తిరుగుబాటుకు సరిహద్దు ఆవల ఉగ్రవాద మౌలిక
వసతుల దుర్గం ఉపయోగపడరాదని శత్రువుకు బలమైన హెచ్చరికలు
పంపిన దాడులు"
రక్షణ శాఖ మంత్రి శ్రీ రాజ్‌నాథ్ సింగ్
('యుద్ధరహిత-శాంతిరహిత నేపథ్యంలో వాయుదళం శక్తి'
ఇతివృత్తంగా నిర్వహించిన సదస్సులో ప్రకటన)

# శాంతికోసం బలప్రయోగం

## 2016నాటి మెరుపుదాడులు

- ఉరి సెక్టార్‌లో ఉగ్రవాద దాడి అనంతరం భారత సైన్యం 2016 సెప్టెంబరు 28-29 తేదీల్లో రాత్రివేళ పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే)లో మెరుపుదాడులు నిర్వహించింది. తాను ఆలోచిస్తూ కూర్చోబోనని దెబ్బకుదెబ్బ తీయగలనని భారత్ స్పష్టం చేసింది







నిఘా వర్గాల నేతృత్వాన ముందస్తు ప్రణాళిక మేరకు 2019 ఫిబ్రవరి 26 తెల్లవారుజామున బాలాకోట్‌లోని 'జైషే మొహమ్మద్' (జేఈఎం) ఉగ్రవాద సంస్థకు చెందిన అతిపెద్ద ఉగ్రవాద శిక్షణ శిబిరంపై సైనిక చర్య

- పుల్వామాలో 2019 ఫిబ్రవరి 14న 'జేఈఎం' ఆత్మాహుతి దాడితో సీఆర్పీఎఫ్ దళంలోని 40 మంది వీరులను బలిగొన్నందుకు ప్రతీకారంగా ఈ వైమానిక దాడి నిర్వహించబడింది.

# సాయుధ బలగాల 'రక్షక పాత్ర'

## ఆపరేషన్ గంగ

- ఉక్రెయిన్ సంక్షోభం నేపథ్యంలో భారత వాయుసేన (ఐఏఎఫ్) 'సి-17' విమానాలను 24 ట్రిప్పులు నడిపి, అక్కడినుంచి 2,457 మంది భారతీయులను స్వదేశానికి తరలించింది

## ఆఫ్ఘనిస్థాన్ నుంచి తరలింపు

- 2021లో యుద్ధ కల్లోలంతో అట్టుడుకుతున్న ఆఫ్ఘనిస్థాన్ నుంచి 21 ట్రిప్పులు విమానాలు నడపడంద్వారా అక్కడినుంచి 579 మందిని భారత వాయుసేన తరలించింది.

## ఆపరేషన్ మైత్రి

- నేపాల్‌లో 2015నాటి భూకంపం అనంతర పరిస్థితుల్లో సహాయ, రక్షణ కార్యకలాపాల కోసం భారత వాయుసేన తన ఆస్తులన్నిటినీ సమీకరించి రక్షణ కార్యకలాపాలు చేపట్టింది. ఆ మేరకు భారత వాయుసేనకు చెందిన అనేక విమానాలు/హెలికాప్టర్లు 1,638 ట్రిప్పుల ద్వారా 5,973 మంది ప్రజలను రక్షించాయి.









# కోవిడ్-19 అదృశ్య శత్రువుతో పోరాటం

## 2020లో తొలిదశ

- **భారత వాయుసేన.. నావికాదళం**
  *చైనా తదితర దేశాల నుంచి 4,200 మంది భారతీయులను స్వదేశం తరలించాయి. అంతర్జాతీయ వైద్య సహాయం కింద భారత వాయుసేన 584 ట్రిప్పులు, 780 గంటల ప్రయాణం ద్వారా 862 టన్నుల సామగ్రిని రవాణా చేసింది.*
- సాయుధ బలగాలు.. వైద్య సేవా విభాగాల సిబ్బందితో క్వారంటైన్ సదుపాయాలు నిర్వహించబడ్డాయి.
- 'డీఆర్‌డీవో, డీపీఎస్‌యూ'లు కోవిడ్ రక్షణ సదుపాయాలు కల్పించడంతోపాటు వ్యక్తిగత రక్షణ పరికరాలు, శానిటైజర్లు, మాస్కులు తదితరాలను ఉత్పత్తి చేశాయి.

## 2021లో రెండోదశ

- భారత వాయుసేన, భారత నావికాదళం దేశవిదేశాలకు ఆక్సిజన్ కంటెయినర్లు, వైద్య పరికరాల రవాణా/తరలింపు చేపట్టాయి.
  *ఆపరేషన్ సముద్ర సేతు-2 కింద భారత వాయుసేన 3,757 గంటల మేర 1.4 మిలియన్ ఎయిర్ నాటికల్ మైళ్ల ప్రయాణం ద్వారా 15,306 టన్నుల సామగ్రిని తరలించింది*
  భారత నావికాదళం యుద్ధ నౌకలు దాదాపు రెండు నెలలపాటు ప్రయాణ నౌకల తరహాలో 53,000 నాటికల్ మైళ్లకుపైగా (దాదాపు1,00,000 కి.మీ) ప్రయాణించాయి
- 'డీఆర్‌డీవో, డీపీఎస్‌యూ'లు, కంటోన్మెంట్ బోర్డులు దేశవ్యాప్తంగా కోవిడ్ చికిత్స సదుపాయాలు కల్పించాయి
- 'డీఆర్‌డీవో' యుద్ధ ప్రాతిపదికన దేశవ్యాప్తంగా 1,200 ఆక్సిజన్ ప్లాంట్లు ఏర్పాటు చేసింది
- 'డీఆర్‌డీవో' అనుబంధ కోవిడ్ చికిత్స ఔషధం '2-డీయాక్సీ-డి-గ్లూకోజ్ (2-డిజి)ని రూపొందించింది
- పౌర అధికార యంత్రాంగానికి సేవలందించడం కోసం ఎన్‌సీసీ కార్యకర్తలను మోహరించారు.
- సాయుధ బలగాలు తమ సిబ్బంది మొత్తానికీ టీకాలను సమర్థంగా పూర్తిచేశాయి.



# మానవతా సహాయం – విపత్తు ఉపశమనం (హెచ్ఏడీఆర్)

- జాతీయ సముద్ర ప్రయోజనాలకు అనుగుణంగా భారత నావికాదళం హిందూ మహాసముద్ర ప్రాంతంలో నిర్దిష్ట కార్యక్రమ ప్రాతిపదికన మోహరించింది
- హోర్ముజ్, గల్ఫ్ ప్రాంత జలసంధుల ద్వారా భారత వాణిజ్య ఓడలు కట్టుదిట్టమైన భద్రత నడుమ సురక్షితంగా ప్రయాణించే విధంగా భారత నావికాదళం 'ఆపరేషన్ సంకల్ప్' ద్వారా భరోసా ఇచ్చింది
- మెడికల్ ఆక్సిజన్ సరఫరాను వేగిరపరచే దిశగా భారత నావికాదళం 'ఆపరేషన్ సముద్రసేతు-2' చేపట్టింది.
  ఈ మేరకు పది యుద్ధ నౌకలను దాదాపు రెండు నెలలపాటు వినియోగించగా, ఈ విధుల్లో భాగంగా అవి 53,000 నాటికల్ మైళ్లు ప్రయాణించాయి
- 'ఆక్సిజన్ ఎక్స్ ప్రెస్'
  కోవిడ్-19 సమయంలో లక్షద్వీప్, మినికోయ్ సరిహద్దు ద్వీప ప్రాదేశిక ప్రాంతాలకు ఆక్సిజన్ సిలిండర్ల సరఫరా నిర్వహణ దిశగా భారత నావికాదళ దక్షిణ కమాండ్ నుంచి 'ఐఎన్ఎస్ శారద, ఎంపీవీ మేఘన' యుద్ధ నౌకలు నియమించబడ్డాయి
- 'మిషన్ సాగర్'
  దక్షిణ చైనా సముద్రం, హిందూ మహాసముద్ర ప్రాంతంలో ద్రవీకృత వైద్య ఆక్సిజన్, ఇతర వైద్య పరికరాల రవాణా బాధ్యతలను భారత నావికాదళం సమర్థంగా నిర్వహించింది
- వివిధ దేశాలకు 1.5 లక్షల కోవిడ్-19 టీకా డోసులను చేరవేయడం కోసం భారత నావికాదళం 'పి-81' విమానాలను వినియోగించింది.









వింగ్ కమాండర్
**అంజలీ సింగ్**

విదేశాల్లోని దౌత్య కార్యాలయాల
పరిధిలో (మాస్కోలోని భారత
రాయబార కార్యాలయంలో

లెఫ్టినెంట్
**భావనా కస్తూరి**

2019 నాటి గణతంత్ర దినోత్సవాల సైనిక కవాతులో
అందరూ (ఆర్మీ సేవా దళం) పురుషులతో కూడిన
సమూహానికి నాయకత్వం వహించిన తొలి మహిళ





కెప్టెన్

**అభిలాష బరాక్**

సైన్యంలోని యుద్ధవిమాన దళంలో పైలట్‌గా నియమితురాలైన తొలి మహిళ; నాసిక్‌లోని 'కంబాట్ ఆర్మీ ఏవియేషన్ ట్రెయినింగ్



కెప్టెన్

**తానియా షెర్గిల్**

2020 సైనిక వ్యవస్థాపన దినోత్సవం కవాతులో పూర్తిగా పురుషులతో కూడిన అనుబంధ సమూహానికి నాయకత్వం వహించిన తొలి భారత సైనికాధికారిణి





### లెఫ్టినెంట్ కమాండర్
## కరాబీ గగోయ్

సైన్యంలోని యుద్ధవిమాన దళంలో పైలట్‌గా నియమితురాలైన తొలి మహిళ; నాసిక్‌లోని ‘కంబాట్ ఆర్మీ ఏవియేషన్ ట్రెయినింగ్

### ఫ్లైట్ లెఫ్టినెంట్
## శివాంగి సింగ్

రఫేల్ యుద్ధ విమానానికి తొలి భారత మహిళా పైలట్‌గా నియమితురాలైన వాయుసేన అధికారిణి; 2022 నాటి గణతంత్ర దినోత్సవ కవాతులో వాయుసేన శకటంపై సగర్వంగా నిలబడి ఇనుమడిస్తున్న మహిళాశక్తిని చాటారు

## ఫ్లయింగ్ ఆఫీసర్లు

# ప్రస్తుతం ఫ్లైట్ లెఫ్టినెంట్లు

అవనీ చతుర్వేది, భావనా కాంత్, మోహనా సింగ్... ముగ్గురూ యుద్ధ విమానాలకు తొలి మహిళా పైలట్లుగా నియమితులయ్యారు.



ఫ్లైట్ లెఫ్టినెంట్స్


భావనా కాంత్ అవనీ చతుర్వేది మోహనా సింగ్



# జాతీయ యుద్ధ స్మారకం

## వీర సైనికులకు సముచిత శ్రద్ధాంజలి

- సాయుధ బలగాల అసమాన త్యాగాలకు గౌరవ సూచకంగా 2019 ఫిబ్రవరి 25న ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ న్యూఢిల్లీలో జాతీయ యుద్ధ స్మారకం (ఎన్‌డబ్ల్యూఎం)ను జాతికి అంకితం చేశారు
- స్వతంత్ర భారతంలో అమరులైన 26,000 మంది యుద్ధవీరుల గౌరవార్థం 'ఎన్‌డబ్ల్యూఎం' రూపొందింది
- ఈ స్మారకం వద్ద 'త్యాగ చక్రం'పై పేర్లు రాయబడిన అమరవీరులను గౌరవించడంలో భాగంగా ప్రతిరోజూ సాయంత్రం అమర/నిరంతర జ్యోతివద్ద శ్రద్ధాంజలి ఘటించేందుకు వారి కుటుంబంలో ఒకరిని ఆహ్వానిస్తారు
- ఈ నేపథ్యంలో ఇండియా గేట్‌వద్ద గల 'అమర్ జవాన్ జ్యోతి'ని 2022 జనవరిలో 'ఎన్‌డబ్ల్యూఎం' వద్దగల నిరంతర జ్యోతితో విలీనం చేశారు
- "స్వర్ణిమ్ విజయ్ వర్ష్" వేడుకలు అత్యంత ఘనమైన రీతిలో నిర్వహించబడ్డాయి




# 2019 బాలాకోట్‌లో వైమానిక దాడి

- జాతీయ విద్యావిధానానికి అనుగుణంగా నాణ్యమైన విద్యను అందించడం కోసం భాగస్వామ్య విధానంలో దేశవ్యాప్తంగా 100 సైనిక పాఠశాలలు ఏర్పాటు కానున్నాయి
  - ప్రతి రాష్ట్రం/కేంద్రపాలిత ప్రాంతంలో కనీసం ఒక పాఠశాల
  - ఇప్పటికే ఆమోదం పొందిన 21 పాఠశాలల్లో 2022-23 విద్యా సంవత్సరానికి ప్రవేశ ప్రక్రియ ప్రారంభం
  - కొత్తగా ఆమోదం పొందిన వాటిలో 10 సైనిక పాఠశాలల్లో చేరే 485 మంది అభ్యర్థులతో తొలి తాత్కాలిక జాబితా ఖరారు
- లక్షమంది క్యాడెట్ల స్థాయికి ఎన్‌సిసి విస్తరణకు పథకం
  - 1,283 పాఠశాలలు/కళాశాలల (సరిహద్దు ప్రాంతాల్లో 896, తీరప్రాంతాల్లో 255, వాయుసేన ఠాణాల్లో 132 వంతున) గుర్తింపు
- క్యాడెట్లలో జాతీయ, అంతర్జాతీయ అవగాహనను మరింత పెంచేందుకు వీలుగా 'ఎన్‌సీసీ'లో యువజన ఆదానప్రదాన కార్యక్రమం



# ఒకే ర్యాంకు... ఒకే పెన్షన్ పథకం

- రిటైర్మెంట్ తేదీతో నిమిత్తం లేకుండా ఒకే సర్వీసు కాలం పూర్తిచేసుకుని రిటైరయ్యే ఒకే ర్యాంకులోని రక్షణ సిబ్బందికి మొత్తానికీ ఒకేరకమైన పెన్షన్‌సదుపాయం
- 'ఒకే ర్యాంకు.. ఒకే పెన్షన్' పథకం అమలు సందర్భంగా బకాయిల కింద మొత్తం 20.6 లక్షల మంది పెన్షనర్లు/కుటుంబ పెన్షనర్లకు రూ.10,795 కోట్లు పంపిణీ
- 'ఒకే ర్యాంకు.. ఒకే పెన్షన్' పథకం అమలుతో ఖజానాపై వార్షిక భారం రూ.7,123 కోట్లు

## 'స్పర్ష్' ప్రారంభం

- రక్షణ సిబ్బందికి పెన్షన్ల స్వయంచాలిత చెల్లింపు నిమిత్తం ఒక సమీకృత వ్యవస్థ ప్రారంభం
- ఎలాంటి బాహ్య మధ్యవర్తిగానీ, అభ్యర్థనలుగానీ అవసరం లేకుండా రక్షణ శాఖ పెన్షనర్ల బ్యాంకు ఖాతాలకు నేరుగా పెన్షన్ సొమ్ము జమచేసే ప్రక్రియ
- దాదాపు 5 లక్షల మంది పెన్షనర్లను ఈ వేదిక పైకి చేర్చడం ద్వారా కీలక మైలురాయిని చేరుకున్న 'స్పర్ష్'

2020-21 ఆర్థిక సంవత్సరంలో రూ.578కోట్లకుపైగా మాత్రమే పంపిణీ చేయగా, 2021-22లో రూ.11,600 కోట్ల భారీ మొత్తం పంపిణీ





# సురక్షిత భారతం దిశగా సరిహద్దుల్లో అభివృద్ధి

- సరిహద్దు రహదారుల సంస్థ (బీఆర్‌వో) 2014 ఏప్రిల్ నుంచి 6,763 కిలోమీటర్ల మేర రోడ్లను నిర్మించింది. ఇందులో భారత-చైనా సరిహద్దున 1400 కిలోమీటర్ల పొడవైన 32 రోడ్లు ఉండగా, ప్రధాన కీలక/వ్యూహాత్మకంగా ముఖ్యమైన ప్రాంతాల్లో 5,300 కిలోమీటర్లకుపైగా రోడ్లు నిర్మించబడ్డాయి
- ఒకే సంవత్సరంలో అత్యధిక మౌలిక వసతుల రికార్డులో భాగంగా 2021-22లో మొత్తం 102 ప్రాజెక్టులను 'బీఆర్‌వో' పూర్తిచేయగా వీటిలో 87 వంతెనలు, 15 రోడ్లు ఉన్నాయి.
- నిము-పదమ్-ర్చా రోడ్డు, లాహుల్-స్పితి మార్గాల మీదుగా లేహ్ వరకూ అన్ని రుతువులలోనూ ఉపయోగపడే ప్రత్యామ్నాయ మార్గంగా సముద్ర మట్టానికి 10,000 అడుగుల ఎత్తున ప్రపంచంలోనే పొడవైన అటల్ సొరంగాన్ని రోహ్‌తంగ్ వద్ద నిర్మించగా, ఇది 2020 అక్టోబరు నుంచి వినియోగంలోకి వచ్చింది.
- అలాగే లద్దాఖ్‌లో ఉమ్‌లింగ్ లా టాప్‌ను దాటేందుకు 19,300 అడుగుల ఎత్తున ప్రపంచంలోనే ఎత్తయిన వాహనాలు ప్రయాణించగల రోడ్డును నిర్మించింది. వ్యూహాత్మకంగా కీలకమైన ఈ 52 కిలోమీటర్ల రోడ్డు సరిహద్దులలోని గ్రామాలను అనుసంధానిస్తుంది



అటల్ సొరంగం



ఉమ్‌లింగ్ లా టాప్

- తవాంగ్‌కు అన్ని రుతువులలోనూ అనుసంధానం దిశగా బలిపడా-చార్‌దౌర్-తవాంగ్ మార్గంలో సెలా కనుమను తప్పిస్తూ సెలా సొరంగం నిర్మాణం ప్రారంభమైంది
- అరుణాచల్ ప్రదేశ్‌లో నిషిపూ టన్నెల్ తవ్వకం పనులు 2022 మే నెలలో పూర్తయ్యాయి. పశ్చిమ కామెంగ్ జిల్లాలోని బలిపడా-చార్‌దౌర్-తవాంగ్ మార్గంలో 5,700 అడుగుల ఎత్తున 500 పొడవున ఈ సొరంగం నిర్మితమవుతోంది. ఇందులో అత్యాధునిక లైటింగ్ సహా రక్షణ సదుపాయాలు కల్పిస్తున్నారు
- సిక్కింలో 11,000 అడుగుల ఎత్తున ఫ్లాగ్ హిల్-డోకలా మార్గంలో నిర్మించిన 140 అడుగుల పొడవైన రెండు వరుసల క్లాస్-70 తొలి మాడ్యులర్ వంతెనపై ఇటీవలే వాహన రాకపోకలను అనుమతించారు
- న్యూఢిల్లీలోని 'బీఆర్‌వో' ప్రధాన కార్యాలయంలో "రోడ్డుభద్రత-అవగాహన, రోడ్లు-వంతెనలు-గగన క్షేత్రాలు, సొరంగాల్లో భద్రత"పై నైపుణ్య కేంద్రాలను ప్రారంభించారు.



సెలా సొరంగం



నిషిపూ సొరంగం



# రక్షణ శాఖలో డిజిటలీకరణ

## జీవన సౌలభ్యం కోసం సాంకేతికత

- పారదర్శక విధానాలు
- వేగవంతమైన ప్రక్రియ
- మధ్యవర్తులకు తావులేదు
- ఇ-ఛవానీ ప్రాజెక్టు
  62 కంటోన్మెంట్ బోర్డుల పరిధిలోని 20 లక్షల మందికిపైగా ప్రజలకు ఆన్‌లైన్ పౌరసేవలకు శ్రీకారం
- 'ల్యాన్' నెట్‌వర్క్
  రక్షణ, మాజీ సైనిక సంక్షేమం, రక్షణార్థిక విభాగాల్లో 'ఎయిర్ గ్యాప్డ్' ఇంటర్నెట్ సహా ఇంటర్నెట్ నెట్ వర్క్‌లు ప్రారంభం.

- గగనతల సర్వే అవసరమైన అభివృద్ధి ప్రాజెక్టులకు సంబంధించి రక్షణ శాఖ అనుమతుల క్రమబద్ధీకరణలో భాగంగా రక్షణ శాఖ నుంచి గగనతల సర్వే అనుమతి పొందడం కోసం భౌగోళిక సమాచార ఆధారిత ఆన్‌లైన్ దరఖాస్తు కోసం పోర్టల్ ప్రారంభం
- విద్యుత్ ప్రాజెక్టులు, పరిశోధనాత్మక సర్వే అన్వేషణ, పరిశోధక కార్యకలాపాల కోసం గగనతల సర్వేసహా అన్నిరకాల 'నిరభ్యంతర' ధ్రువీకరణ (ఎన్‌వోసీ) ఆన్‌లైన్ ద్వారా మంజూరు
- క్యాంటీన్ల కోసం ఎఎఫ్‌డి-1 వస్తువుల (కార్లు, మోటార్ సైకిళ్లు వగైరాల) కొనుగోళ్ల కోసం పోర్టల్
- సీఎస్‌డీ (ఎస్ఎఫ్‌పీడీ) వస్తువులన్నిటి కోసం 100 శాతం, ఎఫ్‌డీ వస్తువులకు 99 శాతం వంతున డిజిటల్ చెల్లింపులు చేయబడ్డాయి



# రక్షణశాఖ భూములు.. ఎస్టేట్ రంగంలో సాధించిన విజయాలు


- రక్షణ రంగ నిర్వహణకు సంబంధించి అన్నిరకాల లిఖితపూర్వక వివరాల నమోదుకు వీలుగా భూ నిర్వహణ వ్యవస్థ ప్రారంభించబడింది.
- రక్షణశాఖకు చెందిన మొత్తం భూములపై రెండో దశ సర్వే రికార్డు సమయంలో 2021 మార్చి 31కల్లా పూర్తయింది
- భాభా అణుశక్తి పరిశోధన కేంద్రం తోడ్పాటుతో రూపొందించిన 'మార్పును పసిగట్టే సాఫ్ట్ వేర్' ద్వారా ఆక్రమణలను గుర్తించేందుకు అత్యాధునిక విధానం సిద్ధం
- ఢిల్లీ కంటోన్మెంట్‌లోని జాతీయ రక్షణశాఖ ఎస్టేట్స్ మేనేజ్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్ ప్రాంగణంలో ఆధునిక భూమి సర్వే సాంకేతికతలపై ప్రతిపాదిత నైపుణ్య కేంద్రం త్వరలోనే ప్రారంభం కానుంది.



భాభా అణుశక్తి పరిశోధన కేంద్రం




నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిఫెన్స్ ఎస్టేట్స్ మేనేజ్‌మెంట్, ఢిల్లీ కంటోన్మెంట్


"భారతదేశం స్వావలంబన అంశంపై మాట్లాడుతున్నపుడు స్వయం కేంద్రిక వ్యవస్థ గురించి తానెన్నడూ ప్రబోధించదు. భారతదేశం స్వప్నిస్తున్న స్వావలంబనలో సదా యావత్ ప్రపంచ సంతోషం, సహకారం, శాంతి ఇమిడి ఉంటాయి."
ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ
(మే 12, 2020న జాతినుద్దేశించి చేసిన ప్రసంగం)


रक्षा मंत्रालय
రక్షణ
మంత్రిత్వ శాఖ
8 సంవత్సరాల
నైపుణ్యం
@SpokespersonMoD
@DefenceMinIndia
MinistryofDefenceGovernmentofIndia